


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

శుక్రవారం 7 మార్చి 2025 5 పేజీలు




## ధర్మారం సోషల్ వెల్ఫేర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

### - ఇంటర్ పరీక్షా కేంద్రం తనిఖీ

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

డిచ్పల్లి మండలం ధర్మారం గ్రామంలోని సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల/కళాశాలను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం సందర్శించారు. కళాశాల లోని కిచెన్, డైనింగ్ హాల్, క్లాస్ రూమ్‌లు, డార్మెటరీ, స్టోర్ రూం లను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, ఇతర సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. కిచెన్, డైనింగ్ హాల్, డార్మెటరీ, స్టోర్ రూంలను సందర్శించి, బియ్యం నిల్వలు, కూరగాయల నాణ్యతను, సరుకుల స్టాక్ ను పరిశీలించారు. వంట నూనె, పాలు, పండ్లు, కోడిగుడ్ల





నాణ్యత పరిశీలించిన కలెక్టర్, కాల పరిమితి ముగిసిన వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ వినియోగించకూడదని నిర్వాహకులకు సూచించారు. నాణ్యతా లేమితో కూడిన నాసిరకం బియ్యం, ఇతర ఏవైనా సరుకులు పాఠశాలకు కేటాయించబడిన సందర్భాల్లో మండల అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. పాఠశాల సముదాయాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మెనూ పట్టికను పరిశీలించి, (మిగతా 2లో)

## పెండింగ్ కేసులను పోలీస్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలి

- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
- ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి పోలీస్ అధికారులు,సిబ్బంది పని చేయాలి
- సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కల్పించాలి
- జిల్లా ఎస్పీ సింధు శర్మ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



పెండింగ్ కేసులను పోలీస్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలి అని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ సింధుశర్మ గురువారం రోజున జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు (మిగతా 2లో)



## ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రశాంతంగా నేటి నుండి ప్రారంభం అయి ప్రశాంతంగా జరిగాయని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. గురువారం రోజున ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని 38 కేంద్రాలలో 7949 మంది విద్యార్థులకు గాను 7789 మంది విద్యార్థులు హాజరు కాగా, 160 మంది గైర్ హాజరయ్యారని తెలిపారు. ఇందులో 7278 మంది విద్యార్థులు జనరల్ అభ్యర్థులకు గాను 7137 మంది హాజరు అయ్యారని, 141 మంది గైర్ హాజరు అయ్యారని, వొకేషనల్ కోర్సులో 671 మందికి గాను 652 మంది హాజరు కాగా 19 మంది విద్యార్థులు గైర్ హాజరయ్యారని తెలిపారు.

## ప్రజలకు ప్రభుత్వం పై విశ్వాసం లేనట్టుదా...??

### - ఎల్లారెడ్డి భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు, పైడి ఎల్లారెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**

ఉమ్మడి నిజామాబాద్ కరీంనగర్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన కారణంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రం లో, గురువారం, భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డి మండల, పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉన్నప్పటికీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించు,కోకపోవడంలో,ప్రజలకు ప్రభుత్వం ఏమాత్రం విశ్వాసం ఉందో ప్రజలు బుద్ధి చెప్పినారని, ఎల్లారెడ్డి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు, పైడి ఎల్లారెడ్డి అన్నారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీ ప్రారంభించి, అక్కడి నుండి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీ,ముగించారు. ఎమ్మెల్సీ అంజి రెడ్డి గెలుపు



ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త గెలుపు, అలాగే 41 నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ ఆదిత్యం కనబరిచి 40% తెలంగాణ కాషాయం అయిందని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిజెపి గెలుస్తూ , తప్పకుండా తెలంగాణ రాష్ట్రం కాషాయ మాయం అవుతుందని, ఆయన అన్నా రు. భారతీయ జనతా పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి , పార్టీ కోసం పనిచేసిన గ్రామ (మిగతా 2లో)



## విద్యార్థులు మానసిక ఒత్తిని జయించాలంటే నిబంధనలు పాటించాల్సిందే



### - జిల్లా మానసిక వైద్యాధికారి డా.జి.రమణ

**సూర్య రాజంపేట**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు స్పెషల్ ఆఫీసర్ మైశకళ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ జి రమణ హాజరయ్యారని తెలిపారు. విద్యార్థుల నిర్దేశించి (మిగతా 2లో)

# విద్యార్థులు మానసిక ఒత్తిని జయించాలంటే నిబంధనలు పాటించాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా మానసిక వైద్యాధికారి డాక్టర్ రమణ మాట్లాడుతూ పరీక్షల కాలంలో విద్యార్థులు ఎవ్వరూ మానసిక వత్రికి గురికా వద్దని ప్రణాళిక బద్ధంగా చదువుకోవాలని సూచించారు పరీక్షా సమయానికి మానసిక సమస్యలు తలెత్తడం సహజమని వాటిని అధిగమించినప్పుడే అనుకున్న లక్ష్యాలను ఛేదించగలమని వివరించారు. కఠినమైన సబ్జెక్టులను ముందుగా ప్రణాళిక వేసుకొని అర్థం కాని వాటిని ఉపాధ్యాయులనడిగి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు సరైన మోతాదులో ఆహారం సరైన నిద్ర మానసిక ప్రశాంతత అత్యవసరం అన్నారు. మానసిక ప్రశాంతత కొరకు యోగా మెడిటేషన్ వ్యాయామం లాంటివి చేయాలన్నారు. అంతేకాకుండా పరీక్షల్లో ఫెయిలయ్యామని తక్కువ మార్కులు వచ్చాయని ఈ మాత్రం కృంగిపోకూడదని మరొక్క అవకాశం కోసం ఎదురు చూడాలని మానసిక ఆందోళనకు నిరాశ నిస్పృహలకు లోను కావద్దని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం విద్యార్థుల మానసిక సమస్యలకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ అందించారు. అంతకుముందు జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి మానసిక సమస్యలు ఉన్న వెంటనే తరగతి ఉపాధ్యాయులను గాని దగ్గర్లోని వైద్యులను గాని సంప్రదించాలని లేనిచో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 టెలి మానస్ ను సంప్రదించి కౌన్సిలింగ్ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ మైశకళ, జిల్లా సోషల్ వర్కర్ డాక్టర్ రాహుల్, %మీన్రూ% శ్రీకాంత్, ఉపాధ్యాయులు గీత, సంధ్యారాణి, కళావతి, గంగ, మమత, ఆశా కార్యకర్త ఇందిరా మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులను పోలీస్ అధికారులు చొరవ తీసుకొని వెంటనే పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ.. పెండింగ్ (అండర్ ఇన్వెస్టిగేషన్) లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని పరిశోధన చేసి ఫైనల్ చేయాలి అన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని అన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. కొత్త కేసులతో పాటు చాలా కాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు. ఫంక్షనల్ వర్టికల్స్ అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యునిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి ల యొక్క ప్రాముఖ్యత పై అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం,అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు. విధులలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన పోలీసు అధికారులు మరియు సిబ్బందిని గుర్తించి వారికి ఎస్పి గారు ప్రశ%శీ%ష పత్రాలను అందజేయడం జరిగింది వారిలో 1. ఎస్. అనిల్ ఎస్సై మాచారెడ్డి, 2. గంగారెడ్డి ఏఎస్ఐ ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ , 3. ప్రియాంక ఉమెన్ కానిస్టేబుల్ బిక్నూర్. 4. రాములు కానిస్టేబుల్ బిబిపేట్, 5 . విజయ్ కానిస్టేబుల్ కామారెడ్డి, 6. శిరీష ఉమెన్ కానిస్టేబుల్ దేవునిపల్లి, 7. నవీన్ కానిస్టేబుల్ దేవునిపల్లి 8. శ్రీనివాస్ సదాశివ నగర్ పోలీస్ స్టేషన్, 9. సాయిబాబా తాడ్వాయి పోలీస్ స్టేషన్,10. భవిత ఉమెన్ కానిస్టేబుల్, 11. చంద్రయ్య కానిస్టేబుల్ నాగిరెడ్డిపేట్, 12., రవీందర్ కానిస్టేబుల్ పెద్ద కొడంగల్,13. నదీమ్ కానిస్టేబుల్ బిచ్కుంద,14. వెంకటేశ్వర్లు కానిస్టేబుల్ నసరూళ్ళబాద్ , 15. జావిద్ కానిస్టేబుల్ నసరూళ్ళబాద్ గార్లకు ఎస్పి మేడం ప్రశ%శీ%ష పత్రాలను అందజేస్తూ అభినందించడం జరిగింది. ఈ సమావేశంలో కామారెడ్డి ఏఎస్పీ చైతన్య రెడ్డి ఐపీఎస్ మేడం గారు, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కే నరసింహారెడ్డి గారు, డీఎస్పీలు సత్యనారాయణ, శ్రీనివాసులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య, డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మురళి, సీఐలు, ఆర్ఐలు ఎస్ఐలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలు ప్రశాంతం...420 గైర్హాజరు....

## - ఒకరి పై మాల్ ప్రాక్టీస్ కేసు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:** ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం రెండవ సంవత్సరం తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ భాష సబ్జెక్టుతో పరీక్ష లు ప్రారంభమయ్యాయని జిల్లా ఇంటర్ విద్య అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. 420 విద్యార్థులు గైర్హాజరు కాగా ఒక విద్యార్థి చీటీ లు రాయగా పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేశామని అన్నారు. మొత్తం జిల్లాలో 16,343 మంది విద్యార్థులకు గాను15,923 విద్యార్థులు పరీక్షల కు హాజరయ్యారని తెలియజేశారు. మొత్తం 97.4 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ధర్మారంలోని సాంఘిక సంక్షేమ జూనియర్ కళాశాల తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 49 పరీక్ష కేంద్రాలను



తనిఖీలు చేశారు. నిజామాబాద్ ఖిల్లా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల – బీ సెంటర్ లో ఓ విద్యార్థి చీటీలు రాస్తుండగా ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం పట్టుకుని మాల్ ప్రాక్టీస్ కేసు నమోదు చేసింది. జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు తాను ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ లు, హై పవర్ కమిటీ, బల్క్ అధికారి, కస్టోడియన్లు తనిఖీ చేసి పర్యవేక్షణ చేసారని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తెలియజేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి శ్రీ తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని ఖిల్లా ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ఏ సెంటర్, బి సెంటర్ , నిజామాబాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, కంటేశ్వర్ లోని ఎస్సార్ జూనియర్ కళాశాలలను, రవి కాకతీయ జూనియర్ కళాశాల ఏ సెంటర్, బీ సెంటర్, మహిళా కాకతీయ జూనియర్ కళాశాలలను తనిఖీ చేసి సమీక్షించారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు , రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి పది పరీక్ష కేంద్రాలను తనిఖీ చేయగా హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో నాలుగు పరీక్ష కేంద్రాలను, మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 19 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ మూడు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. కాగా నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

## ఎస్సీ వర్గీకరణలో ఉప కులాలకు సమన్యాయం అందించాలి

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో 59 కులాలకు వారి వారి జనాభా ప్రాతిపదికన సమన్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా నాయకురాలు లక్ష్మి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద డప్పులు వాయిస్తూ మంత్రివర్గ విస్తీర్ణలో మాదిగలకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు శామర్తి రాజు,లావణ్య, ఎనగుర్తి పద్మ ,కాస్తారి శైలేష్, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు .



# ధర్మారం సోషల్ వెల్ఫేర్ కళాశాలను సందర్శించిన కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఇంటర్ పరీక్షలు ఇప్పటికే ప్రారంభం అవగా, త్వరలో జరిగే టెన్త్ క్లాస్ వార్షిక పరీక్షల కోసం పదవ తరగతి బాలికలకు పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాలలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చేందుకు తక్షణమే పనులు జరిపిస్తామని అన్నారు. అంతకుముందు కలెక్టర్ రెసిడెన్షియల్ స్కూల్ లో కొనసాగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా గదులను సందర్శించి, పరీక్షల నిర్వహణ తీరుతెన్నులను, సీ.సీ కెమెరాల పనితీరును పరిశీలించారు. కాపీయింగ్ కు అవకాశం లేకుండా గట్టి నిఘా నడుమ పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ లోనికి అనుమతించకూడదని సూచించారు. కలెక్టర్ వెంట పాఠశాల ప్రిన్సిపల్ మాధవీ లత, స్థానిక అధికారులు ఉన్నారు.

## ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం లేనట్టుదా...??

(మొదటి పేజీ తరువాయి)

కార్యకర్తలకు మండల నాయకులకు, జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు నర్సింలు,పట్టణ అధ్యక్షులు రాజేష్ , రాష్ట్ర జిల్లా నాయకులు, బత్తిని దేవేందర్, మరి బాలకిషన్, కొవ్వూరి బాలరాజ్, మాజీ మండల అధ్యక్షుడు కుశల కంటి సతీష్, ఎస్ఎన్ రెడ్డి, మద్రి బాలయ్య, లింగం పేట్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ , జిల్లా గిరి జన మోర్చా ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ మండల నాయకులు సీనియర్ కార్యకర్త కురుమ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు సందర్భంగా న్యాయవాదుల సంబరాలు

**సూర్య ఇందూర్:**

కరీంనగర్ ,నిజామాబాద్ అదిలాబాద్ ,మెదక్ జిల్లాల ఉపాధ్యాయ నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య ,పట్టభద్రుల నియోజకవర్గం లో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్ని అంజిరెడ్డి గెలుపొందిన నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా బీజేపీ లీగల్ సెల్ మరియు న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో జిల్లాకోర్టు చౌరస్తాలో టపాకాయలు కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం లో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధ్యాయ నిరుద్యోగ యువత పట్ల నిర్లక్ష్య వైఖరికి నిరసన వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉత్తర తెలంగాణ ప్రజలు తీర్పునిచ్చి భాజపా పై విశ్వాసం తెలియజేశారని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో అమలవుతున్న ప్రగతి పథకాలు ప్రజలకు చేరువవతున్న తీరుకు స్పందించిన ప్రజలు భాజపా కు అనుకూలంగా సంఘటితం అవుతున్నారని తెలిపారు. తెలంగాణలో ప్రజలు భాజపా పట్ల విశ్వాసాన్ని చూపారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు భాజపా నాయకత్వంలో ఉన్నప్పుడే అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా జరుగుతాయని జగన్ పేర్కొన్నారు.దేశానికి నూతన జవసత్వాలు అందించి ప్రగతి పథకాలకు నూతన ఒరవడిని మోడీ తీర్చిదిద్దారని అభివర్ణించారు. భాజపా కు అండదండలు అందించిన ఉపాధ్యాయ పట్టభద్రుల ఓటర్లందరికి ప్రజలకు జగన్ అభివాదాలు తెలియజేశారు. రాబోవు రోజులలో రాష్ట్రంలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కోరారు కార్యక్రమంలో న్యాయవాదులు బిట్ల రవి ,పిల్లి శ్రీకాంత్,విఘ్నేష్ పడిగేల వెంకటేశ్వర్, అంజలి, లక్మన్ రాజు,యాదగిరి,కేశవరావు, నారాయణ దాసు,అనిల్ వి మ్ మహేష్ దిలీప్ అవుల నారాయణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్మికుల రెండేళ్ల జీతాలు వెంటనే చెల్లించాలి

## - సీఐటీయూ డిమాండ్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి పట్టణంలోని కామారెడ్డి మున్సిపల్ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం రోజున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరెండేళ్ల జీతాలు మరియు ఈఎస్ ఐ అని %వంఱ.జూట% అవుతోకలను సరిచేయ ాలని ఈరోజు ఉదయం ఐదు గంటల నుండి సిఐటి యు ఆధ్వర్యంలో మున్సిపల్ కు పారిశు ద్యానికి సంబంధించిన పని బంద్ చేసి మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది.గత ఐదు నెలల నుంచి అనేకమార్లు మున్సిపల్ కార్మికుల మున్సిపల్ కమిషనర్లకు వినతిపత్రం ఇచ్చిన పట్టించుకోని వైనాన్ని నిరసిస్తూ ఓకే రెన్నలల్లో ఆరుగురు కమిషన్ మారడం ఇక్కడి రాజకీయాలకు నిదర్శనం. ఇప్పటికైనా రాజకీయ నాయకుల జోక్యం లేకుండా మున్సిపల్ అధికారులు కానీ జిల్లా స్పెషల్ ఆఫీసర్ గా ఉన్న జిల్లా కలెక్టర్ గాని స్పందించి మున్సిపల్ కార్మికుల రెండవ జీతాలు ఇవ్వాలని మున్సిపల్ సంబంధించిన పరిష్కరి ంచాలని ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు వేధింపులు మానుకోవాలని ఇప్పటికీ స్పెషల్ ఆఫీసర్ పాలన కూడా రాజకీయ ఒత్తిళ్లకు లోబడి పని చేస్తున్న మున్సిపల్ అధికారులు రాజ్యాంగ బద్ధకంగా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది కానీ కొంతమంది అధికారులకు రాజకీయ నాయకుల తొత్తులుగా గా మారిన అధికారులు మున్సిపల్ కార్మికులైన అట్టడుగు వర్గాలకు



చెందిన దళితులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ చెందిన కార్మికులు వీళ్లను ఇబ్బంది పెట్టడం సరైన పద్ధతి కాదని ఇప్పటికైనా అధికారుల తీరు మార్చుకోవాలి అనేకసార్లు కమిషనర్ గార్లకు పత్రాలు ఇచ్చిన స్పందించకపోవడంతో అధికారుల వేధింపులతో మానసికంగా ఇబ్బంది పడుతున్న కార్మికులు ఈరోజు మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ ధర్నా వద్దకు మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి వచ్చి మీ స్థానిక సమస్యలు అయినా రెండు నెల జీతాలు %జూట% ఈఎస్ఐ జీతాలు సమస్యలు పరిష్కరిస్తామని వారు స్పందిస్తూ ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కారం కాకపోతే మెరుపు సమ్మె కైనా సిద్ధమైతమని కమిషనర్ గారితో కార్మికులు కార్మిక నాయకులు మరియు సీఐటీయూ బృందం నాయకులు వారికి తెలియజేశారు. సోమవారం లేదా మంగళవారం నాడు మా జీతాలు రాకుంటే ఎప్పటికైనా మెరుపు సమ్మెకు పోతామని కమిషనర్ గారికి తెలియజేయడం జరిగింది మా సమస్యలు మున్సిపల్ కార్మికులకు ప్రతినెల జీతాలు రావాలని 60 సంవత్సరాలు వారి ప్లేస్ లో రీప్లేస్ లో వారి కుటుంబంలో ఒకరికి ఉద్యో అవకాశం కల్పించాలని లేనిపక్షంలో రిటర్మెంట్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని కొరతూ కార్మిక భద్రతకల్పించాలని లేనిపక్షంలో వారి కుటుంబానికి స్థానం కల్పించాలని లేనిపక్షంలో వారి కుటుంబానికి10 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని బదిలీ వర్కర్స్ బెనిఫిట్స్ కల్పించాలని ప్రతినెల 5వ తేదీన జీతా చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ %ఎఱబ% జిల్లా నాయకత్వం పాల్గొనడం జరిగిందని ఈ కార్యక్రమంకు అధ్యక్ష కార్యదర్శులుసమావేశానికి సంతోష్ బాధ్యతలు వహించి ఉన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే రాజనర్సు జిల్లా కార్యదర్శి మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రభాకర్ కాట్రియాల ప్రభు నాయకులు ఎర్రోలు నరసవ్వ ఎల్బుజావా ఎల్ బుధవా ఎర్రోళ్ల నర్సవ్వ నడిపి నడుస్తావా భూదేవి పంగా .సావిత్రి విజయ్ కిషన్ రాజ్యలక్ష్మి=( %= ా%.లక్ష్మి ) ఎర్రోళ్ల నరసవ్వ కళావతి %దీబఅఎష్ట్ర% శివరాజా వడ్లు రాజేందర్ దొబ్బుల ప్రవీణ్ బొకే మధు సుమారు 400 మంది కార్మికులు పాల్గొన్నారు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ కామారెడ్డి జిల్లా సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ

**సూర్య మోర్తాడ్**



మిత వాదానికి వ్యతిరే కంగా ప్రజా పందా కై పోరాటం చేసిన కామ్రేడ్ సుభాష్ చంద్రబోస్ (రవన్న ) 9వ వర్ధంతి సభను ఈ నెల 9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నందున సభను విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ జిల్లా నాయకులు జి. కిషన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వర్ధంతి సభకు సంబంధించి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఒక పత్రిక ప్రకటన గురువారం విడుదల చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కామ్రేడ్ రవన్న సిపిఐ (ఎంఎల్ ) ప్రజాపంథా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గాను న్యూ డెమోక్రసీ కార్యదర్శి గా పనిచేసినట్లు తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపాడని ప్రకటనలో గుర్తు చేశారు. తను బ్రతికి ఉన్నప్పుడు ఎన్నో నిందలు, ఆరోపణలు చేసిన వాళ్లు ప్రస్తుతం రవన్న వారసులమని చెప్పుకుంటుంటే బాధేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు సిసలైన వారసులమని ప్రజలను అయోమయంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గతంలో కామ్రేడ్ రవన్న సంతాప సభ తిండిప్రోలులో నిర్వహిస్తే ఇల్లందు నుండి ప్రస్తుతం వారసులని చెప్పుకుంటున్న న్యూ డెమోక్రసీ నాయకులు సభకు ఏ ఒక్కరు వెళ్ళవద్దని ఆదేశాలు జారీ చేసిన విషయం మర్చిపోయారా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దశరథ్, దయాల్ సింగ్, మజీద్, గొల్ల భూమన్న, శ్రీనివాస్, గజానంద్, నాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో అడవి పందులు బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన మంద చిన్న నరసింహులుకు చెందిన మొక్కజొన్న పంటను గురువారం అడవి పందులు ధ్వంసం చేశాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిస్తే చేతికి అందిన పంటను అడవి పందులు ధ్వంసం చేశాయని రైతు నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఎంపీడీవో

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు గ్రామంలో గురువారం ఎంపీడీవో నరేష్ ఉపాధి పనులను పరిశీలించారు.గ్రామంలో పెద్ద చెరువులో ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న ఫిష్ పండ్ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొలతల ప్రకారంగా కూలీలకు డబ్బులు చెల్లించాలన్నారు.కూలీల శాతం పెంచి వారికి పనులు చూపించాలని క్షేత్ర సహాయకునికి సూచించారు.కూలీల హాజరు రిజిస్టర్ పరిశీలించారు.ఎండల తీవ్రతకు జాగ్రత్తపడాలని తెలిపారు.వీరి వెంట ఏపీవో నరేందర్,పంచాయతీ కార్యదర్శి సావిత్రి,టెక్నికల్ అసిస్టెంట్ వినోద్, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు చందర్,కూలీలు పాల్గొన్నారు.

## రాజంపేట మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు

**సూర్య రాజంపేట**



మెదక్, నిజామాబాద్, ఆదిలా బాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేషన్ %మీాజ% గా అంజి రెడ్డి విజయం సాధించిన ందుకు గురువారం రాజంపేట మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సావుసాని సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు జరిపారు. మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మాట్లాడుతూ ఈ విజయనందించిన గ్రాడ్యుయేషన్ ఓటర్లకు బిజెపి కార్యకర్తలకు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మల్కా కొమురయ్య గారు అంజి రెడ్డి విజయం సాధించిన సందర్భంగా అందరూ సంతోషించారని కోరారు తెలంగాణలో ఏ ఎలక్షన్ జరిగినా ప్రజలందరూ బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు అలాగే వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్లలో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ మున్సిపల్ ఎలక్షన్లలో బిజెపి కైవసం చేసుకుంటుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రెటరీ గంగారెడ్డి సీనియర్ నాయకులు పిట్ల శీను బీజేవైఎం అధ్యక్షులు సతీష్ రెడ్డి. బల్ల కిషోర్. గ్రామ అధ్యక్షులు రాము. సాయి రెడ్డి. రాజిరెడ్డి అరుణ్ గౌడ్. కమ్మరి నాగరాజు.బాలయ్య.సంతోష్ బాల నర్సు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## మైనార్టీ రెసిడెన్షియల్ విద్యార్థులతో ఇఫ్తార్ విందు పాల్గొన్న ఎంఐఎం నాయకుడు రజాక్....!

**సూర్య ఎల్లారెడ్డి**



రంజాన్ మాసం ను పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఐదో రోజు రంజాన్ ఉపవాస దీక్ష చేపట్టిన మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులుతో కలిసి ఇఫ్తార్ విందులో ఎల్లారెడ్డి ఎంఐఎం పార్టీ అధ్యక్షులు అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా అబ్దుల్ రజాక్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి మైనారిటీ రెసిడెన్సి కళాశాల పేరు తేవాలని రాష్ట్ర ప్రభుత్వం కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని కష్టపడి చదివి మైనారిటీ సమాజానికి సొసైటీ కి మంచి పేరు తేవాలని కోరారు. ఈ కార్య క్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి దుర్మరణం

**సూర్య మాక్లూర్**



ఆర్టీసీ బస్సు ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం చెందాడు.మాక్లూర్ ఎస్ఐ కథనం ప్రకారం గవారే విఠల్ (45) అనే వ్యక్తి గుత్పా శివారులో గల 63 వ,జాతీయ రహదారిపై ప్యాచ్ వర్క్ చేయడానికి ఆరుగురు వ్యక్తులు రాగా అక్కడే ఉన్న డాంబారు ప్లాంటుకు డాంబర్ ను తూకం వేయడానికి ఇద్దరు వ్యక్తులు టాటా ఏస్ లో వెళ్ళగా మిగతా నాల్గురు వ్యక్తులు రోడ్డు దాటుతుండగా ఇక వ్యక్తిని ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఘటన స్థలంలోనే మృతి చెందాడు.మృతినిది రుద్రూరు మండలం సులేమాన్ నగర్ గ్రామంగా గుర్తించారు.పోస్ట్ మార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతిని కుమారుడు గవారే గణేష్ పిర్యాదు మేరకు ఆర్టీసీ డ్రైవర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు.

## రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు కాయం

### - రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి

**సూర్య,లింగంపేట్**

తెలంగాణ రాష్ట్రంలో రానున్న రోజుల్లో బిజెపి పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పైడి ఎల్లారెడ్డి అన్నారు. ఆయన గురువారం లింగంపేట్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు.ఉద్యోగస్తుల,గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలను బిజెపి పార్టీ విజయాలు సాధించడంతో మండల బిజెపి నాయకులతో అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు బిజెపి పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. విజయోత్సవ కార్యక్రమంలో లింగంపేట మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్, ఎల్లారెడ్డి గ్రాడ్యుయేషన్ ఇంచార్జ్ హైమావతి,జిల్లా కార్యవర్గ సభ్యులు దత్తు రాములు,ఓబి సిమోర్చ అధ్యక్షుడు మహారాజుల మురళి,బిజెపి నాయకులు ఆంద్యాల ఉదేష్, మూతి శ్రీనివాస్, శ్రీకాంత్,రాజులం నాగరాజు,కల్వర్ సాయిలు, చేపూరి వంశీ,బీజేవైఎం నాయకులు రజినీ కాంత్, సుభాష్,భీమయ్య,పెద్ది శివయ్య,పెద్ద సంగీత,బర్ల చందు,నవీన్ కుమార్,బిజెపి కార్యకర్తలు భూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు పరిశీలించిన ఇంచార్జీ ఎంపిడిఓ ఆతినారపు ప్రకాష్

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలం లోని సబ్దల్పూర్ గ్రామ పంచాయతీ లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను గురు వారం ఇంచార్జీ ఎంపిడిఓ అతినారపు ప్రకాష్ పరిశీలించారు ,ఉపాధి హామీ పనుల గురించి మాట్లడారూ ఆయన మాట్లాడుతూ కూలీల పేర్లు మస్టర్లో విధిగానమోదు చేయాలని సూచించారు, వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపివో వినోద్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ ఆనంద్,జయశ్రీ ఫీల్డ్ అసిస్టెంట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం అసెంబ్లీలో చట్టం చేయాలి

**- చట్టం సాధన కోసం లక్ష సంతకాల సేకరణ మహోద్యమం - రాష్ట్ర బడ్జెట్లో 5 శాతం నిధులు కేటాయించాలి**

**- ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య**

**సూర్య బోధన్**

గురువారం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నిజామాబాదు కమిటీ విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షులు గైని రాములు అధ్యక్షతన బోధన్ పట్టణంలోని టిటిడి కల్యాణ మండపంలో జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ రమేష్ బాబు మాట్లాడుతూ 2012 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం 300 రూపాయలు మాత్రమే చెల్లిస్తుందని, దీనితో వికలాంగులు ఎట్లా బ్రతుకుతారని ప్రశ్నించారు.నిత్యావసర సరకుల ధరలు 300 రెట్లు పెంచిన మోడీకి వికలాంగుల పెన్షన్స్ పెంచాలనే ఆలోచన ఎందుకు రావడం లేదన్నారు2015డిసెంబర్ 3న అర్భటంగా ప్రధాన మంత్రి ప్రారంభించిన సుగమ్య భరత్ అభియాన్ పథకం అమలుకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకునేందుకు నిధులు బడ్జెట్లో ఎందుకు కేటాయించలేదని అన్నారు. 2025-26 కేంద్ర బడ్జెట్లో వికలాంగులకు మొండి చెయ్యి చూపినారని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 0.025 శాతం కేటాయించడం ఎంత వరకు సమంజసం అన్నారు.మోడీ పాలనలో కేటాయించిన నిధుల్లో 2020-21లో 64 శాతం, 2021-22లో 86 శాతం, 2022-23లో 79 శాతం, 2023-24 లో 93 శాతం విడుదల చేయకుండా వికలాంగుల గురించి మాట్లాడే హక్కు మోడీ ప్రభుత్వంకు ఎక్కడిదాని అన్నారు. వికలాంగుల కోసం అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాలకు నిధుల కేటాయింపులో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపిందని అన్నారు. స్కీం ఫర్ ది ఇంప్లిమెంటేషను ఆఫ్ పర్సన్ విత్ డిజేబుల్స్ యాక్ట్ పథకానికి కేటాయింపులు మరింత తగ్గించడం ఆందోళన కల్గిస్తున్నదని అన్నారు. 2022-23లో 250.39 కోట్లు, 2024-25లో 135.33 కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్లో 115.10 కోట్లకు తగ్గించరని అన్నారు.గత బడ్జెట్లో వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలకు 758.01 కోట్లు కేటాయిస్తే ఈ బడ్జెట్లో 741.80 కోట్లకు తగ్గించారు. మానసిక వికలాంగుల కోసం అమలవుతున్న టెలిమెంటల్ హెల్త్ ప్రోగ్రామ్ కోసం గత బడ్జెట్లో 90 కోట్లు కేటాయిస్తే 2025-26 బడ్జెట్లో 79.60 కోట్లకు తగ్గించారు. పార్లమెంట్ స్టాండిరగ్ కమిటీ చేసిన సిఫార్సులను విస్మరించరని అన్నారు. ఇందిరా గాంధీ జాతీయ వికలాంగుల పెన్షన్ పథకంకు కేటాయింపులను పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఎందుకు నిరాకరించిందని ప్రశ్నించారు. వికలాంగుల జనాభాలో కేవలం 3.8 శాతం మంది వికలాంగులకే వర్తించే ఇందిరా గాంధీ నేషనల్ డిసబుల్ట్ పెన్షన్ స్కీం పథకంను వికలాంగులందరికి వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టే రాష్ట్ర బడ్జెట్లో వికలాంగులకు 5శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు బి సంగప్ప, జిల్లా కోశాధికారి రామ్ పటేల్, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.కె. నజీర్, రాకేష్, సాయమ్మ, ఎల్లయ్య, గోపాల్ యాదవ్, చింటూ, సాయిలు, లక్ష్మణ్, హరీష్, అడప బోర్ర సాయిలు, లకన్, కృష్ణ, రాజు, ప్రకాష్ పటేల్, పాండు, గింజ ఎల్లయ్య, కల్పనా కుమారి, సాగర్ బాయ్ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ సైలెన్సర్ల ధ్వంసం

**మోపాల్**



నిజామాబాద్ నగరములో నిబంధనలకు విరుద్ధంగా బైకు కు ఏర్పాటు చేసుకున్న సైలెన్సర్లను ట్రాఫిక్ పోలీసులు ధ్వంసం చేశారు. బైకులకు అమర్చిన సైలెన్సర్ల ను తొలగించి వాటిని గురువారం నగరం లోని ఎన్టీ ఆర్ చౌరస్తా వద్ద రోడ్డు రోలర్ తో తొక్కించారు. ఈ కార్యక్రమం లో ఏసీపీ నారాయణ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్, ఎసైలు సుమన్, చంద్రశేఖర్, పోలీసులు పాల్గొన్నారు.

## జంగంపల్లిలో ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన సైదుగారి శ్రావణ్ (23) అనే యువకుడు గురువారం తన ఇంటి వద్ద ఉన్న కొట్టంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబీకులు గమనించి చూసేసరికి మృతి చెందాడు. కాగా మృతుడు కల్లుబట్టిలో విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తూ గత కొంతకాలంగా మతిస్థిమితం సరిగా లేక మద్యానికి బానిసగా మారి గతంలో చాలాసార్లు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని కుటుంబ సభ్యులు తెలిపారు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుని తల్లి రేణుక పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు

## మండలంలో ముమ్మరంగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**సూర్య- బిక్కనూర్**



రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు 30 సంవత్సరాల పైబడిన వారికి ఎన్సిడి కార్యక్రమంలో భాగంగా బిపి, షుగర్, క్యాన్సర్ ఇతర వ్యాధుల నిర్ధారణ కొరకు చేపట్టిన వైద్య పరీక్షలు మండల కేంద్రంలో గురువారం కొనసాగాయి. ఈ సందర్భంగా ఏఎన్ఎం శ్యామల మాట్లాడుతూ 30 సంవత్సరాల పైబడిన వారు ప్రతి ఒక్కరూ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని, దీనికోసం ఆశా కార్యకర్తలకు, ఆరోగ్య సిబ్బందికి సహకారం అందించాలని ఆమె కోరారు. అలాగే మండలంలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాలలో వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి దివ్య, మండల ఆరోగ్య విస్తీర్ణ అధికారి వెంకటరమణ వ్యాధి నిర్ధారణ పరీక్షలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు సంతోషి, సుకన్య తదితరులు పాల్గొన్నారు

## మార్చ్ 10న, ప్రధాన మంత్రి అప్రెంటీస్ షిప్ మేళా

**మోపాల్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర ఐటీఐ లో మార్చ్ 10,సోమవారం రోజున ప్రధాన మంత్రి అప్రెంటిస్ షిప్ మేళా ఉంటుందని జిల్లా కన్వీనర్ ఐటిఐ ప్రిన్సిపాల్ యాదగిరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి జిల్లాలో ఐటిఐ కోర్సులు పూర్తి చేసిన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఆసక్తి గల వారు https///www.apprenticeshipindia.gov.in సైట్ లో రిజిస్టర్ చేసుకొని టెన్త్ క్లాస్, ఐటిఐ ధ్రువపత్రాలు, ఆధార్, పీపీ, ఫోటోలు వెంట తెచ్చుకోవాలని సూచించారు. మేళాకు ఎల్ అండ్ టీ, మహీంద్రాఅండ్ మహీంద్రా, తెలంగాణ ఆర్టీసీ, టాటా, హ్యుందాయ్, వరుణ్ మోటార్స్, సుఖజీత్ స్టార్చ్ మిల్, తదితర ప్రముఖ కంపెనీలు ప్రతి నిధులు హాజరై అభ్యర్థులను ఎంపిక చేసుకుంటారని వివరించారు. వివరాలకు 94410 74767 నంబర్ లో సంప్రదించాలని, ఇట్టి అవకాశాన్ని అందరు ఉపయోగించు కోవాలని తెలిపారు.

## వ్యవసాయ బావిలో దాచిపెట్టిన కలప దుంగలు స్వాధీనం

**మోపాల్**

నిజామాబాద్ జిల్లాలో రోజు రోజు కు కలప దొంగలు ఎక్కువ అవుతున్నారు. వివిధ మార్గాలు వెతుకుతు కలపను దాచి పెడుతున్నారు. దింట్లో భాగంగా ఎల్లమ్మ కుంట అటవీ ప్రాంతంలోని వ్యవసాయ బావిలో దాచి పెట్టిన కలప దుంగలను అటవీ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఆర్వో రాధిక తెలిపిన వివరాల ప్రకారం ఇరవై రోజుల క్రిందట అడవిలో చెట్లను నరికి దుంగలను గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో నీటి అడుగున దాచి పెట్టారు. నమ్మ దగిన సమాచారం మేరకు బావిలో దుంగలను గుర్తించి సిబ్బంది సాయంతో బయటకు తీశారు. స్వాధీనం చేసుకున్న 50,దుంగలను నిజామాబాద్ డివిజనల్ కార్యాలయానికి తరలించినట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నట్లు పెర్కొన్నారు పేర్కొన్నారు. సెక్షన్ అధికారులు మానస, సాయికుమార్,బీట్ అధికారులు లింగన్న, షర్మిళ, సురేష్, ఉదయ్ ప్రవీణ్, విజయభారతి, బేస్ క్యాంప్ సిబ్బంది భీమా, రవి. పాల్గొన్నారు.




## మా కొడుకును స్వదేశానికి రప్పించండి

**సూర్య బోధన్**

నిజామాబాద్ జిల్లా బోధన్ దుబాయ్ లో వుంటున్న తమ కుమారుడు గుండారం చంద్ర శేఖర్‌ను తిరిగి ఇండియా స్వదేశానికి రప్పించాలని నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెగడపల్లి గ్రామానికి చెందిన తండ్రి గుండారం ప్రభాకర్, తల్లి గుండారం భాగ్యలక్ష్మి మీడియా ముఖంగా తమ గోడును వెళ్లబోసుకున్నారు... కామారెడ్డి జిల్లా గాంధారి మండలానికి చెందిన ఏజెంట్ కృష్ణ అనే సదరు వ్యక్తి 8 నెలల క్రితం తమ వద్ద లక్ష రూపాయలు తీసుకొని తమ కుమారుణ్ణి దుబాయ్‌కి పంపాడని, ఏజెంట్ కృష్ణ తన కుమారుడికి ఇక్కడ చెప్పిన ఉద్యోగం కాకుండా దుబాయిలో తమ కుమారుడితో కంపెనీ వారు వెట్టి చాకిరీ చేయిస్తున్నారని, ఎనిమిది నెలల నుండి జీతం కూడా ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ కుమారుని ఇండియాకు తిరిగి రప్పించాలని ఎన్నిసార్లు ఏజెంట్ ఆఫీసు చుట్టూ తిరిగినా ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని,ఎలాగైనా తమ కుమారుణ్ణి ఇండియాకు తిరిగి రప్పించి తమ డబ్బులు తమకు ఇప్పించాలని బాధితులు పోలీస్ వారిని వేడుకున్నారు.

## రక్తదానం చేసిన వారిని జిల్లా సమన్వయకర్త అభినందించిన బాలు

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసరంగా బ్లడ్ అవసరం ఉన్నందున రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 50 యూనిట్ల బ్లడ్ ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో సహకరించిన దానికి రెడ్డి డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గారిని అధ్యక్షులు కిరణ్ గారిని మరియు వారి సభ్యులను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చైర్మన్ రాజన్న గారు మరియు సెక్రటరీ రఘుకుమార్ వారిని అభినందిస్తూ మన కామారెడ్డిలో బ్లడ్ లేక ఎవరు ప్రాణాన్ని ఎవరికీ ప్రాణహాని కాకూడదని ఎందుకు మీరందరూ సహకరిస్తూ మరియు కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా యువత ముందుకు వచ్చి సభ్యత్వాన్ని స్వీకరించ స్వీకరించాలని కోరుతూ ఈరోజు కొత్తగా పదిమంది చేరిన సభ్యులను ప్రత్యేకంగా పేరుపేరునా అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం రాజన్న సెక్రటరీ రఘుకుమార్ కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ఆర్గనైజర్లు శివ పుట్ట చంద్రశేఖర్ విలాస్ శ్రీకాంత్ రాజు రవి మైరు పటేల్ కుమార్ సాయి వైద్య అధికారి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ దంపతులు...!

**సూర్య ఎల్లారెడ్డి**



నాగిరెడ్డిపేట్ మండలంలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన ధారబోయిన నర్సింలు కుమారుడు నవీన్ వివాహం జలాల్పూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలో మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, చిరు కానుకను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనతోపాటు అల్లాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దత్తు, రేపల్లివాడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాదయ్య, మాజీ ఎంపీటీసీ సంతోష్, చంద్రబాబు మరియు జర్నలిస్టు సంతోష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీల గెలుపుతో పార్టీ శ్రేణుల సంబరాలు

**సూర్య మాక్లూర్**

బీజేపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ,టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలవడంతో మండల కేంద్రంలో అధ్యక్షురాలు మదరి మమత ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు మాట్లాడుతూ తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చిన బీజేపి పార్టీ గెలుస్తుందని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా తమ పార్టీ సత్తా చాటుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు గంగొని సంతోష్,అనిల్,సురేష్ నాయక్,మట్ట చరణ్,శ్రీనాథ్,రమేష్ నాయక్,రాజేశ్వర్,గంగారెడ్డి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో రాబోయేది బిజెపి ప్రభుత్వం

**- ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించిన సందర్భంగా పైడి ఎల్లారెడ్డి నాయకత్వంలోభారీ ర్యాలీ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ఉమ్మడి నిజామాబాద్ కరీంనగర్ మెదక్ అదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించిన కారణంగా ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఉన్నటువంటి పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు డాఎం శ్రీ పైడి ఎల్లారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం



అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీ ప్రారంభించి అక్కడినుండి శివాజీ విగ్రహానికి పూలమాలవేసి బైక్ ర్యాలీ ముగించడం జరిగింది . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంజి రెడ్డి గారి గెలుపు ప్రతి ఒక్క బీజేపీ కార్యకర్త గెలుపు, అలాగే 41 నియోజకవర్గాల్లో భారతీయ జనతా పార్టీ ఆదిత్యం కనబరిచి 40% తెలంగాణ కాషాయం అయిందని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో బిజెపి గెలుస్తూ , తప్పకుండా తెలంగాణ రాష్ట్రం కాషాయ మాయం అవుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు అలాగే భారతీయ జనతా పార్టీకి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి , పార్టీ కోసం పనిచేసిన గ్రామ కార్యకర్తలకు మండల నాయకులకు, జిల్లా నాయకులకు ప్రత్యేక



ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మండల అధ్యక్షులు నర్సింలు గారు, రాజేష్ గారు, లింగంపేట్ మండల అధ్యక్షులు క్రాంతి కుమార్ గారు, జిల్లా గిరిజన మూర్చ ప్రధాన కార్యదర్శి నరేష్ నాయక్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## రాష్టంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**సూర్య- భిక్కనూర్**

రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఆశాభావం వ్యక్తం చేశారు. పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమురయ్య లు విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద పార్టీ నాయకులతో కలిసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపిన విజ్ఞులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు దేశంలో మోడీ చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఓట్లు వేసి గెలిపించారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా బిజెపి అభ్యర్థులు గెలుపొందడం ఖాయమన్నారు. బిజెపి అభ్యర్థులకు ఓట్లు వేసిన మండల పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అత్తిలి తిరుమలేష్, రెడ్డిగారి రమేష్ రెడ్డి, పైడి రాజశేఖర్ రెడ్డి, యాదగిరి గౌడ్, రవీందర్ రెడ్డి, నర్సింలు, ఏక్ నాథ్, సిద్దు, బాల్ లింగం, సత్యనారాయణ, బసవ రెడ్డి, చిన్నోళ్ల శంకర్ పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రెండు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

**సూర్య కామారెడ్డి/మాచారెడ్డి:**

కామారెడ్డి జిల్లాలోనిమాచారెడ్డి మండలంలోని ఆరేపల్లి స్టేజి వద్ద రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మాచారెడ్డి ఎస్ఐ అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాక్టర్లకు ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నందున రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేశామని తెలిపాడు. మాచారెడ్డి మండలంలోని ఇసుక వ్యాపారులు అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠినచర్యలు తప్పవని ఇలాంటి వారైనా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## మొక్కజొన్న పంటను ధ్వంసం చేసిన అడవి పందులు

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని తిప్పాపూర్ గ్రామ శివారులో అడవి పందులు బీభత్సం సృష్టించాయి. గ్రామానికి చెందిన మంద చిన్న నరసింహులుకు చెందిన మొక్కజొన్న పంటను గురువారం అడవి పందులు ధ్వంసం చేశాయి. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి పంట పండిస్తే చేతికి అందిన పంటను అడవి పందులు ధ్వంసం చేశాయని రైతు నర్సింలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకున్నాడు.




## School uniform కుట్టడంలో మహిళలు నైపుణ్యం పెంపొందించుకోవాలిలి

**- DRDO. Sayagaoud**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కు యూనిఫారం కుట్టడం లో నైపుణ్యం పెంచుకోవాలని ,నాణ్యమైన దుస్తులు సకాలంలో పంపిణీ చేయాలని కోరారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం లో గల సమావేశ మందిరంలో అన్ని మండల సమాఖ్య లకు చెందిన మాస్టర్ ట్రెయినర్స్ కు జరిగిన టైలారింగ్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలకు తైలరింగ్ లో బల్క్ కట్టింగు,ఖాజా,బటన్ కుట్టడం లో శిక్షణ ఇస్తున్నామని ఇట్టి శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఇట్టి శిక్షణ ను మాస్టర్ ట్రైనర్ లు రెండు రోజుల పాటు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో %ణ=ణా% సయగాచిడ్,%ూణ=ణా% రవీందర్ డీపీయం సాయిలు,%ూావీ =ఖయివఅనవతీ%,శిక్షకులు మాధవి,లత,పద్మ,సుజాత,మంజుల అన్ని మండల లా నుండి మహిళా టైలర్ లు పాల్గొన్నారు.

## కామ్రేడ్ రాయల సుభాష్ చంద్రబోస్ వర్ధంతి సభ

**సూర్య మోర్తాడ్**

మిత వాదానికి వ్యతిరే కంగా ప్రజా పందా కై పోరాటం చేసిన కామ్రేడ్ సుభాష్ చంద్రబోస్ (రవన్న ) 9వ వర్ధంతి సభను ఈ నెల 9న ఖమ్మం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నందున సభను విజయవంతం చేయాలని సిపిఐ (ఎంఎల్ ) మాస్ లైన్ జిల్లా నాయకులు జి. కిషన్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వర్ధంతి సభకు సంబంధించి వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం ఒక పత్రిక ప్రకటన గురువారం విడుదల చేశారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కామ్రేడ్ రవన్న సిపిఐ (ఎంఎల్ ) ప్రజాపంథా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గాను న్యూ డెమోక్రసీ కార్యదర్శి గా పనిచేసినట్లు తెలిపారు. గతంలో తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా 50 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపాడని ప్రకటనలో గుర్తు చేశారు. తను బ్రతికి ఉన్నప్పుడు ఎన్నో నిందలు, ఆరోపణలు చేసిన వాళ్లు ప్రస్తుతం రవన్న వారసులమని చెప్పుకుంటుంటే బాదేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అసలు సిసలైన వారసులమని ప్రజలను అయోమయంలోకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. గతంలో కామ్రేడ్ రవన్న సంతాప సభ తిండిప్రోలులో నిర్వహిస్తే ఇల్లందు నుండి ప్రస్తుతం వారసులని చెప్పుకుంటున్న న్యూ డెమోక్రసీ నాయకులు సభకు ఏ ఒక్కరు వెళ్ళవద్దని ఆదేశాలు జారీ చేసిన విషయం మర్చిపోయారా అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దశరథ్, దయాల్ సింగ్, మజీద్, గొల్ల భూమన్న, శ్రీనివాస్, గజానంద్, నాని, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన కామారెడ్డి జర్నలిస్టు అభినందించిన రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ మరియు కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం రోజున కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో అత్యవసరంగా బ్లడ్ అవసరం ఉన్నందున రక్త దాన శిబిరం ఏర్పాటు చేసి 50 యూనిట్ల బ్లడ్ ఇవ్వడము జరిగినది. ఈ కార్యక్రమంలో సహకరించిన కామారెడ్డి బ్లడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ని మరియు వారి సభ్యులను జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చైర్మన్ రాజన్న మరియు సెక్రటరీ రఘుకుమార్ వారిని అభినందిస్తూ మన కామారెడ్డిలో బ్లడ్ లేక ఎవరికీ ప్రాణహాని కాకూడదని అందుకు మీరందరూ సహకరిస్తూ మరియు కామారెడ్డి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులుగా యువత ముందుకు వచ్చి సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరుతూ ఈరోజు కొత్తగా పదిమంది చేరిన సభ్యులను ప్రత్యేకంగా పేరు పేరునా అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా చైర్మన్ ఎం రాజన్న సెక్రటరీ రఘుకుమార్ కామారెడ్డి బ్లేడ్ డోనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కిరణ్ ఆర్గనైజర్లు శివ, పుట్ట చంద్రశేఖర్, విలాస్, శ్రీకాంత్, రాజు, రవి, మహి పటేల్, కుమార్, సాయి వైద్య అధికారి మరియు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## నాగిరెడ్డి పేట్ లో సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు.



**సూర్య, నాగిరెడ్డి పేట్**

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థులు అంజిరెడ్డి విజయం సాధించడంతో ఆనందంతో నాగిరెడ్డిపేట్ మండల కేంద్రం లోని ర్యాలీ నిర్వహించి టపాకాయలు కాల్చి మిఠాయిలు ఒకరికినొకరు తినిపించుకొని విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణలో రానున్న అన్ని ఎన్నికల్లో బిజెపి నాయకులే విజయం సాధిస్తారని,తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు, రాజమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవ్ సింగ్ , రాజ్ దాస్ , గోపాల్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి కిషన్, ఓబీసీ మండల అధ్యక్షుడు కృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షుడు రాజా గౌడ్ ,బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రాజు, గోపాల్, అనిల్ రెడ్డి, శ్రీకాంత్, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య రెంజల్**

నిజామాబాద్ ఎంపీ అరవింద్ దిష్టిబొమ్మను రెంజల్ మండల కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేశారు. గురువారం రెంజల్ మండలంలోని సాతాపూర్ చౌరస్తాలో ఎంపీ అరవింద్ స్థానిక ఎమ్మెల్యే మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదని స్థాయికి మించి మాట్లాడడం సిగ్గుచేటని రెంజల్ మండలం కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు సాయ రెడ్డి, బోధన్ డివిజన్ యూత్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ లు అన్నారు. ఎమ్మెల్యేకు బుగ్గ కారుపై ఉన్న శ్రద్ధ పాలనపై లేదంటూ మాట్లాడటం అరవింద్ కు సరికాదని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజకీయ అనుభవంలో ఉన్న వ్యక్తికి గౌరవం ఇవ్వకుండా, అగౌరవకంగా మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు సాయిబాబా గౌడ్, ధనుంజయ్, ఏంఎల్ రాజు, ఓడ్డెక్క మోహన్, యాపార్ శంకర్, జంగం గంగాధర్, కిరణ్, పోచయ్య, సాయిలు, కృష్ణ, శంషాద్దీన్, సాయిలు, శ్రీకాంత్, సద్దాం, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

